సమావేశంలో మాట్లాడుతున్న
జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్‌నాయక్

యువత ఉపాధిపై దృష్టి సారించాలి

జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : యువత ఉపాధిపై దృష్టి పెట్టాలని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని యశోద గార్డెన్‌లో నిర్వహించిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకంపై యువతకు అవగాహన కల్పించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధానంగా విద్యార్థులు లక్ష్యాన్ని సాధించేందుకు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వృత్తి పనిచేసే వారికి స్వయం ఉపాధి కోసం రూ.3లక్షలు ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సత్యనారాయణ, శ్రీనివాస్, మౌనిక, పట్టణవాసులు సత్యనారాయణ, అశోక్‌రెడ్డి, ప్రతాప్, వెంకన్న పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని యశోద గార్డెన్‌లో నిర్వహించిన నవ తెలంగాణ విద్యార్థి సంఘం (ఎన్‌టీవీఎస్)దశాబ్ది ఉత్సవాల్లో హుస్సేన్‌నాయక్ పాల్గొన్నారు. విద్యతోనే యువతకు సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీవీఎస్ నాయకులు రామన్ననాయక్, రమేశ్, భాస్కర్, మధన్, రాంబాబు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

కురవి, డిసెంబర్ 16 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ అన్నారు. కురవి మండలం తట్టు గ్రామానికి చెందిన దళిత రైతు బేతమళ్ల సహదేవ్ మండల కేంద్రంలో శాంతియుతంగా చేపడుతున్న దీక్షకు సోమవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ చేయాలన్నారు. ఏఎస్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గుగులోత్ రవినాయక్, దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్‌ఖాజా, బీఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ నాయకులు ఉపేందర్, టీడీపీ మండల అధ్యక్షుడు వీర స్వామి, బీఆర్ఎస్ దళిత ఉద్యమ నాయకుడు కిన్నెర మల్లయ్య, సీపీఐ గ్రామ కార్యదర్శి రమేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జ్యోతిబస్, గిరిజన సంఘాల నాయకులు కిషన్, రైతులు నారాయణ, వీరన్న, రాజు, క్రాంతి, వెంకటరత్నం తదితరులు సంఘీభావం ప్రకటించారు.

కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తొర్రూరు : ఆటో, మోటార్ రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. సోమవారం తొర్రూరులోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆటో, మోటార్ రంగాల రెండో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల మాదిరిగానే ఆటో, మోటార్ రంగాల కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభ డిసెంబర్ 22న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో, మోటార్ కార్మిక యూనియన్ నాయకులు చిలక మల్లేశ్, సంపత్, కృష్ణ, యాకయ్య, కుమార్, యాకయ్య పాల్గొన్నారు.

నేడు అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలు అందజేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు నిరసనగా నేడు బీఆర్ఎస్ నాయకులు అన్ని గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను అందజేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రైతులపై అక్రమ కేసులను ఎత్తేయాలని నిరసనకు పిలుపునిచ్చారని, నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

అద్దె ఇంట్లో సర్కారు బడి

అద్దె ఇంట్లో చదువుకుంటున్న విద్యార్థులు

- ఇబ్బందిపడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు
- హూన్యతండాలో అసంపూర్తిగా నిర్మాణ పనులు
- భవనం పూర్తి చేయాలని తల్లిదండ్రుల వేడుకోలు

డోర్నకల్, డిసెంబర్ 16 : డోర్నకల్ మండలం హూన్య తండా ఎంపీపీఎస్ పాఠశాల అద్దె ఇంట్లో, అరకొర వసతులతో నడుస్తున్నది. పాఠశాల నిర్వహణ సరిగ్గా లేక విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. ఏడాదిగా పాఠశాల భవనం నిర్మాణంలో ఉండగా, పక్కనే ఉన్న ఒక ఇంటిని అద్దెకు తీసుకొని పాఠశాలను నడిపిస్తున్నారు. గ్రామ పంచాయతీ నుంచి ప్రతినెలా రూ.వెయ్యి అద్దె కడుతున్నారు. గతంలో పాఠశాలలో 35మంది విద్యార్థులుండగా, భవనం లేదనే కారణంతో ప్రస్తుతం 13మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులున్నా విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గిపోతున్నది. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలకు నూతన భవనం, మరుగుదొడ్లు, వంట గది నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. ప్రహరీ నిర్మాణానికి ఈజీఎస్ కింద నిధులు మంజూరయ్యాయి. కాగా, పాఠశాల భవనం, మరుగుదొడ్లు, వంట గది నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారు. భవనం లేదనే కారణంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఏడాది గడిచినా భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో అద్దె ఇంట్లోనే పాఠశాలను నిర్వహిస్తున్నారు. గ్రామ పంచాయతీ నుంచి సంవత్సరం నుంచి అద్దె కూడా చెల్లించడం లేదు. ప్రభుత్వ పాలకులు, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల భవనం, మరుగుదొడ్లు, వంట గది, మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, తండా ప్రజలు కోరుతున్నారు.

హూన్యతండా లో అసంపూర్తిగా భవనం

ధాన్యాన్ని వెంటనే తరలించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మరిపెడ, డిసెంబర్ 16 : కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ ఆదేశించారు. సోమవారం ఆయన మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అబ్బాయిపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రంతోపాటు ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం వచ్చింది?, ఇంకా ఎంత రావాల్సి ఉందనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్లు నిర్మిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా సర్వే జరుగుతున్నదని, ప్రతిరోజూ నివేదికలు ప్రభుత్వానికి ఆన్‌లైన్ ద్వారా సమర్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం కచ్చితమైన సమాచారం క్షేత్రస్థాయిలో సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. పాఠశాలల్లో రుచికరమైన భోజ నం అందించాలని, మంచి వాతావరణంలో చదువు చెప్పాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మెనూ ప్రకారం పిల్లలకు పౌష్టికాహారం అందజేయాలన్నారు. కలెక్టర్ వెంట ఎంపీఈ సోమ్లా, ఆర్ఐ శరత్‌చంద్ర గౌడ్, రెవెన్యూ, జీపీ సిబ్బంది ఉన్నారు.

కురవిలో..

కురవి : కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం కురవి మండలకేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్‌లైన్ ద్వారా పంపిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుతున్నదన్నారు. అనంతరం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, కాంటాలైన ధాన్యాన్ని వెంటనే తరలించాలన్నారు. రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజినీర్ ఉపేందర్, ఎంపీడీవో పాల్గొన్నారు.

మరిపెడ: అబ్బాయిపాలెంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తున్న కలెక్టర్

ముగిసిన గ్రూప్ - 2 పరీక్షలు

మహబూబాబాద్ రూరల్/ తొర్రూరు, డిసెంబర్ 16 : జిల్లాలో సోమవారం (రెండో రోజు) గ్రూప్-2 పరీక్షలు 21కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిశాయి. అన్ని కేంద్రాల వద్ద ఎస్సై స్థాయి అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అభ్యర్థులకు సెంటర్ల వద్ద తాగునీరు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచారు. అభ్యర్థుల హాల్ టికెట్లను పరిశీలించి, హాల్‌లోకి అనుమతించారు. జిల్లాలో మొత్తం 7,470 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, ఉదయం పేపర్-3 పరీక్షను 3,806మంది, మధ్యాహ్నం పేపర్-4 పరీక్షను 3,803మంది రాశారు. 50.91శాతం హాజరు నమోదైనట్లు అధికారులు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేసింది. పరీక్ష సరళిని ఎస్పీ పరిశీలించారు.

పటిష్టమైన బందోబస్తు

మహబూబాబాద్ రూరల్: గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల, ఫాతిమా స్కూల్ కేంద్రాల్లో పరీక్ష సరళిని ఆయన పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూమ్‌కు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలన్నారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

తొర్రూరులో పరీక్ష పూర్తయిన తర్వాత బయటికి వస్తున్న అభ్యర్థులు

తూకంలో మోసం చేస్తే చర్యలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏడీఏ అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండలంలోని కంబాలపల్లిలో ఏర్పాటు చేసిన పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు మద్దతు ధరతోపాటుగా సన్నరకం వడ్లకు బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో తిరుపతిరెడ్డి, ఏఈవో బాలాజీ, రైతులు పాల్గొన్నారు.

జిల్లా క్రికెట్ జట్టుకు ఈశ్వర్ ఎంపిక

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : ఉమ్మడి వరంగల్ జిల్లా అండర్-14 క్రికెట్ జట్టుకు పట్టణానికి చెందిన బోట్ల ఈశ్వర్‌తేజ్ ఎంపికైనట్లు క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అజయ్‌సారథి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో మూడు నెలలుగా క్రికెట్ కోచింగ్ క్యాంపును నిర్వహించామని, నిరంతరం ప్రాక్టీస్ చేయడం వల్ల ఈశ్వర్ ఎంపికయ్యారని పేర్కొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారథి అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేకమంది పేదలు ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని, క్షేత్రస్థాయిలో అధికారులు వారి నివాసాలను పరిశీలించి, అర్హులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుగేంధర్, నవీన్, వెంకన్న, మహమూద్ పాల్గొన్నారు.

జమిలి పేరుతో కేంద్రం డ్రామా

మరిపెడ, డిసెంబర్ 16 : జమిలి ఎన్నికల పేరుతో కేంద్ర ప్రభుత్వం డ్రామాలు చేస్తున్నదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అలవాల వీరయ్య అన్నారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలను 23పార్టీలు 233మంది ఎంపీలు వ్యతిరేకిస్తున్నా, ప్రధాని మోదీ మొండిగా వ్యవహరిస్తూ, బలవంతంగా బిల్లు పాస్ చేయాలని కుట్రలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. కేరళ వామపక్ష ప్రభుత్వం తరహాలో ప్రతి ఇంటికీ రూ.10 లక్షలు గృహ నిర్మాణానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్, నాయకులు నందిపాటి వెంకన్న, రాజయ్య, జిన్నా లచ్చయ్య, ఉప్పలయ్య, సీనియర్ నాయకులు ఎర్ర వెంకన్న, కామీడ్ల వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ఏఎస్సై పేరుతో సైబర్ మోసం..

రూ.80 వేలు స్వాహా

నర్సింహులపేట, డిసెంబర్ 16: 'ఆరోగ్యం బాగాలేదు.. మీ పిల్లలపై కేసు నమోదైంది.. కేసైసీ చేయడం కోసం' అంటూ రకరకాల కారణాలతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. నిరక్షరాస్యులనే కాదు.. ఉద్యోగస్తులను సైతం మోసం చేస్తున్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో ఎస్‌బీఐ మినీ బ్యాంకు నిర్వాహకుడిని సైతం సైబర్ నేరస్తులు మోసం చేసిన ఘటన సోమవారం వెలుగు చూసింది. ఈ నెల 13న రమేశ్‌కు ఓ ఫోన్ కాల్ వచ్చింది. 'నేను ఏఎస్సై భాస్కర్‌రావును మాట్లాడుతున్న.. షాపులో ఉన్నావా?, పాపకు ఆరోగ్యం బాగాలేదు.. ఎస్సై దగ్గర క్యాష్ రూ.80 వేలు ఉంది. అత్యవసరంగా ఫోన్ పే చేయాలి..ఎవరి దగ్గర ఆన్‌లైన్‌లో క్యాష్ లేదు. ఎలాగైనా కావాలి.. వీలైతే మీకు సహాయం చేస్తా? రూ.50 వేలు, రూ.60వేలు మీకు ఎంత వీలైతే అంత అని నమ్మబలకడంతో రమేశ్ రూ.80వేలు ఫోన్ పే పంపించాడు. ఆ తర్వాత మళ్లీ ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. మోసపోయానని గుర్తించిన మినీ బ్యాంకు నిర్వాహకుడు గుగులోత్ రమేశ్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం

డోర్నకల్ : సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం అమ్మపాలెంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క గ్యారెంటీని పేదలకు అందించలేదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పెట్టి హడావుడి చేస్తున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని అప్పుల కుప్పల్లోకి నెట్టిందన్నారు. పేదలకు జీరో కరెంట్ బిల్లు, గ్యాస్ సబ్సిడీ అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మునీర్, సీతారాములు, చెన్నయ్య, పాల్గొన్నారు.

19న చలో హైదరాబాద్

గార్ల, డిసెంబర్ 16: గొల్ల కురుమల హక్కుల సాధన కోసం ఈ నెల 19న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. సోమవారం గోపాలపురం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గొల్ల కురుమలకు రూ.2లక్షల నగదు బదిలీ చేయాలన్నారు. చలో హైదరాబాద్‌కు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎంపీఎస్ నాయకులు ఇమ్మడి గోవింద్, జడ శ్రీను, ఉపేందర్, గొసు వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

దంతాలపల్లి, డిసెంబర్ 16: కాంగ్రెస్ పార్టీ గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు బొల్లం అశోక్, మండల అధ్యక్షుడు ఐల్లయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో ధర్నాకు కరపత్రాల ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడగానే రెండో విడుత గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పి, ఏడాది గడిచినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ నెల 19న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాకయ్య, కొండ వెంకన్న, లింగయ్య, అశోక్, మహేశ్ పాల్గొన్నారు.

రాజేందర్‌కు పూలే నేషనల్ అవార్డు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 15 : పూలే నేషనల్ అవార్డును బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ అందుకున్నారు. సోమవారం న్యూఢిల్లీలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్‌లో చైర్మన్ నల్లా రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యన్ చేతుల మీదుగా అందుకున్నారు. జిల్లా వాసులు గండి వీరేందర్, శ్రీధర్, గోపీ రాజేందర్‌కు అభినందనలు తెలిపారు.

సర్వేను వేగంగా పూర్తి చేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం పట్టణంలోని భవానీనగర్, రామన్నపేట కాలనీల్లో సర్వేను ఆయన పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని, ప్రతి రోజు చేసిన సర్వే రిపోర్ట్‌ను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా కచ్చితమైన సమాచారాన్ని సేకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్, డీఈ ఉపేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ కమాండ్ కంట్రోల్‌కు ఏఎస్సీ బదిలీ

హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ ఎస్సీగా బదిలీ అయిన చెన్నయ్య

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 16 : మానుకోట జిల్లా అడిషనల్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న జోగుల చెన్నయ్య నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ (ఐసీసీసీ) ఎస్పీగా వెళ్తున్నట్లు ఎస్పీ సుధీర్‌రాం నాథ్ కేకన్ పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

*I, ADDIKILA MANASA D/o ADDIKILA SRINIVAS (New Name) previously called as VANGA MANASA W/o VANGA CHAITANYA KUMAR (Old Name) and Residing at H.No.1-1-47/4, Chaitanyapuri Colony, Opp. NIT, Hanumakonda Dist-506004, TG.

NTW-000

CHANGE OF NAME

*I, VANGA NAGAMANI W/o VANGA LAXMAIAH (New Name) Previously called as SWARGAM NAGAMANI D/o JAGANNATHAM (Old Name) H.No. 1-1-47/4, Chaitanyapuri Colony, Opp. NIT, Hanumakonda Dist-506004, T.G.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

పదిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి
- విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

నెల్లికుదురు, డిసెంబర్ 16 : విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి పది ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సూచించారు. మండల కేంద్రంలోని నెల్లికుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీఈవో చేతుల మీదుగా 10వ తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్, క్రీడాపరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా డీఈవో మా ట్లాడుతూ.. స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. పుస్తక పఠనాన్ని అలవర్చుకుంటేనే విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. విషయ నిపుణులు పాఠ్యాంశాల వారీగా రోజువారీ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీల్లో పాల్గొన్న ఏ సుచరిత, షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొన్న బీ జగన్‌తోపాటు రాష్ట్రస్థా యి అండర్ -14 నెట్ బాల్ పోటీల్లో పాల్గొన్న రితిశ్‌ను ఘనం గా సన్మానించారు. కాగా, 2005-06విద్యా సంవత్సరం పూ ర్వ వి ద్యార్థులు పాఠశాలకు అందజేసిన కుర్చీలను డీఈవో ప్ర ధానోపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఏసీజీ మం దుల శ్రీరాములు, హెచ్ఎం రవి, దాతలు బాలాజీనాయక్, పూర్వ విద్యార్థులు భీమన్న, యాకయ్య, నరేశ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

మరిపెడ : పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను దాతల సహకారంతో అందించినట్లు డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మరిపెడ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. మండలంలోని తానంచర్ల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు రూ.4వేల విలువ చేసే స్టడీ మెటీరియల్ ఎంఈవో అనితాదేవితో కలిసి జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాల్నే మాణిక్యం అందజేశారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరి యల్స్ అందజేస్తానని వాగ్దానం చేశానన్నారు. ఈ సంవత్సరం జిల్లా స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచిన వారికి రూ 10,116, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ.5,116 ప్రోత్సాహకాలను అందజేస్తానని తెలిపారు.

నెల్లికుదురు జడ్పీ హెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

భయభ్రాంతులకు గురి చేయొద్దు

బయ్యారం, డిసెంబర్ 16 : ఎల్టీఆర్ కేసులతో గిరిజనేతలను భయభ్రాంతులకు గురిచేయడం తగదని బంజారా సంఘం నాయకులు బానోత్ రాము, ధరావత్ నాగునాయక్, భూక్యా రాములూనాయక్, భూక్యా రవినాయక్ అన్నారు. సోమవారం వారు మండల కేంద్రంలో మాట్లాడుతూ.. షెడ్యూల్డ్ ప్రాంతమైనప్పటికీ గిరిజన, గిరిజనేతర ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటారని, కానీ, ఇటీవలి కాలంలో ఎల్టీఆర్ కేసు ల వల్ల గిరిజనేతర ప్రజలు ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గిరిజన, గిరిజనేతరుల మధ్య ప్రశాంతంగా ఉన్న వాతావరణం దెబ్బతిని అంతరాలు ఏర్పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా నరేశ్‌నాయక్, బానోత్ రాజేశ్‌నాయక్, గుగులోత్ నర్సింగ్, చంటినాయక్, సరిరాంనాయక్, సంజీవనాయక్, చంద్రూనాయక్ పాల్గొన్నారు.

మాట్